



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 15 ఏప్రిల్ 2025 పేజీలు 12


## అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చే శక్తి ఎవరికీ లేదు

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్




కీసర,మేజర్ న్యూస్, (ఏప్రిల్ 14) భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా కీసరలోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ జీవిత సారాన్ని ప్రజలకు వివరించారు. రాజ్యాంగాన్ని మార్చే శక్తి, సత్తా ఎవరికీ లేదని స్పష్టం చేశారు.ఈటల మాట్లాడుతూ, "అంబేద్కర్ గారు కేవలం దళితుల హక్కుల కోసం పోరాడిన నాయకుడు మాత్రమే కాదు. దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన మహనీయుడు. రిజర్వ్ బ్యాంకును సృష్టించినది ఆయనే. ప్రపంచంలో ఇన్ని విగ్రహాలు ఉన్న నాయకుడు మరోకరు లేరు," అని పేర్కొన్నారు.అంతేకాకుండా, కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని విస్మరించి అవమానించిందని ఆరోపించారు. "ఆయనకు భారతరత్నను ఇవ్వకుండా కాంగ్రెస్ తిరస్కరించింది. కానీ 1990లో వీపీ సింగ్ ప్రభుత్వం ఆ గౌరవాన్ని అందించింది. మిగతా 3లో

# అంబేద్కర్ అందరివాడు...

- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- వికారాబాద్‌లో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(ఏప్రిల్ 14):రాజ్యాంగ ప్రధాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న డాక్టర్ భీం రావు అంబెడ్కర్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి లతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తదనంతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ....మహనీయులు ఇచ్చిన స్ఫూర్తి భవిష్యత్తు సమాజానికి

సామాజిక బాధ్యత, సమాజ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.

రాజ్యాంగమే ఈ దేశానికి, ప్రజలకు రక్ష, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి మీద ఉందని తెలిపారు. రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో రాజ్యాంగ పరిరక్షణకు ఎలా వ్యవహరించాలో భవిష్యత్తు తరాలకు తెలవాలని సూచించారు.అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు అన్నారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఒక నక్షత్రం, ఎందుకంటే నక్షత్రం స్వయం ప్రకాశితం. తాను వెలుగుతూ..తన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలకు వెలుగులు పంచుతుంది. నక్షత్రం మాదిరిగానే అంబేడ్కర్ గారు తాను జీవితంలో అత్యున్నత స్థానానికి వెలిగి... మిగతా 3లో



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు సంబురాలు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని ముఖ్యకూడలిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, బక్కని నర్సింలు పూలమాలలు వేసి ఘన నివాళిలర్పించారు. అనంతరం బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపి ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ల వెంకటేష్‌లు, బహుజన సమాజ్ పార్టీ ఆద్వర్యంలో నియోజకవర్గ అద్యక్షుడు సొంటె శ్రీను, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్ ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. మిగతా 2లో




## కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించింది

- బీజేపీ నాయకులు పాపయ్యగౌడ్, జంగయ్య యాదవ్
- మహేశ్వరం,తుక్కుగూడలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మహేశ్వరం,మేజర్న్యూస్(ఏప్రిల్14):కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించిందని బీజేపీ సీనియర్ నాయకులు బస్వ పాపయ్యగౌడ్, కడారి జంగయ్యయాదవ్‌లు అన్నారు.

సోమవారం మండలంలోని అన్ని గ్రామలతో పాటు తుక్కగూడ మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు టి యాధిష్, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షురాలు హేమలతరాజుగౌడ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రమాలకు పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు ఆర్పించారు. మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించింది





**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలు అందించారని,భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రపంచ దేశాలన్నీ రాజ్యాంగాలను పరిశీలన చేసి భారత రాజ్యాంగాన్ని అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా రచించినటువంటి వ్యక్తి మహోన్నతమైనటువంటి గొప్ప మేధావి సంఘసంస్కర్త న్యాయవాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ఎంతోమంది బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా రిజర్వేషన్ల ప్రకారం ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారంటే ,ఉన్నత ఉద్యోగాలులో ఉన్నత స్థానాలలో ఉన్నారంటే అంబేద్కర్ ఏర్పాటు చేసిన రిజర్వేషన్లతోనే యాని అన్నారు.అంబేద్కర్ జీవిత పుస్తకాన్ని చదివి మన జీవితంలో అంబేద్కర్ ఆశయాలను ఎంతవరకు మనకు అవసరమో ఉపయోగించుకొని మిగతా విషయాలను సభ్య సమాజానికి అందించాలని కోరారు . దేశంలో అంబేద్కర్ అంటే ఒక మతాన్ని ఒక కులానికో చెందిన వారు కాకుండా అన్ని వర్గాలకు చెందిన వారిగా ఒక పెద్ద జాతీయ పండుగలాగా దేశం మొత్తం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి , చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్,జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ముత్యం , దేశ్య నాయక్ గారు,కుండే కుమార్, మాధవ చారి, యాదయ్య, శ్రీనివాస్ యువమోర్చ మండల అధ్యక్షులు శ్రవణ్ సాయిలు , భరత్ , కాసుల సురేష్ ,ఎంపీటీసీ లు కుండే వెంకటేష్ ,కృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి నందిశ్వర్,హన్మంతు నాయక్, పంతు నాయక్ , బీజేపీ నాయకులు శ్రీధర్ రెడ్డి , దేవేందర్, మండల రాజు, ఈశ్వర్, రాఘవేందర్,రూపుసింగ్, ఉపేందర్, వెంకటేష్, జంగయ్య, మహేష్, గణేష్, శేఖర్, కరుణాకర్,శ్రీశైలం, దర్శన్, సురేష్,శివ, భగత్, రాఘవేందర్, పవన్, మరియు అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు పాల్గొనడం జరిగింది..

తుక్కుగూడలో బీజేపీ ఆధ్వర్యంలో ..

తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు బరిగెల హేమలతరాజుగౌడ్, మాజీ కౌన్సిలర్లు రాజమోని రాజు,ఎరుకల శివకుమార్ గౌడ్, జపాల సుధాకర్, బిజెపి సీనియర్ నాయకులు గొరిగే దేవేందర్,మున్సిపాలిటీ బిజెపి ఉపాధ్యక్షులు బాదావత్ శ్రీనివాస్ నాయక్, జనరల్ సెక్రెటరీ కృష్ణ గౌడ్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు నార్లకంటి బాలరాజ్, రాపర్తి స్వామి, కటికల ఆంజనేయులు, బరిగెల శ్రీధర్,రాకూరు రవి, పాలమాకుల రవి,నార్లకంటి శ్రీకాంత్,రూప చారి,పల్లె జంగయ్య,దొంత్రమోని రాజు, బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఊరు వాడల్లో ఘన నివాళులు

★మాడ్గుల మండలంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతోత్సవ వేడుకలు ★పాల్గొన్న ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతోత్సవ వేడుకలను మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొల్కులపల్లిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బాబా సాహెబ్ జయంతోత్సవంలో పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా ఆర్కపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బాబా సాహెబ్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కొత్త బ్రాహ్మణపల్లిలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, స్థానిక నాయకులు, పంచాయతి కార్యదర్శితో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా పాత బ్రాహ్మణపల్లిలో మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య బాబా సాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కులనిర్మూలన అంతం కావాలనేది అంబేద్కర్ ఆశయం




శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14) : నర్కూడ గ్రామం జీపిఆర్ వెంచర్ ఆఫీసు ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భారత దేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ యొక్క ఆశయాలను సాధిస్తామని అన్నారు. ఈ సందర్భంగా నీరటి మల్లేష్ మాట్లాడుతూ... అంబేద్కర్ ఈ దేశంలో కుల నిర్మూలన అంతం కావాలని దేశంలో అందరికీ విద్య వైద్యం అందాలని దళితులకు రాజ్యాధికారం రావాలని దేశ ప్రజలు ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలని ఆయన కోరారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత మన దేశం దశ దిశ ఎట్లా ఉండాలి ఎట్లా పరిపాలన కొనసాగించాలి అని రాజ్యాంగంలో క్లుప్తంగా మన దేశాన్ని అధ్యయనం చేసి రాజ్యాంగాన్ని రచించి మనకు ఎంతో మేలు చేశారు. ఇప్పుడు నడుస్తున్న రాజ్యాంగం ప్రకారం ఈ రిజర్వేషన్లు ప్రకారమే మనము రాజ్యాధికారంలోకి వస్తున్నాము ఒకప్పుడు మహిళలకు మాట్లాడే హక్కు చదివే హక్కు గాని రాజ్యాధికారం హక్కులు గాని ఎలాంటివి వర్తించేవి కావు ఇప్పుడు రాజ్యాంగం ప్రకారం మహిళలు కూడా ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాంటి రాజ్యాంగాన్ని రాసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇప్పుడు కొంతమంది కొన్ని ప్రభుత్వాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తూ... మనుధర్మ శాస్త్రాన్ని తెచ్చి మళ్ళీ బానిసత్వం లోకి నెట్టేసే పద్ధతిని తేవాలని చూస్తున్నారు. మళ్లీ అలాంటి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తే బానిసత్వం తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో నీరటి శేఖర్, నీరటి శ్రీశైలం నీరటి మల్లేష్ నీరటి వీరేష్ నీరటి జంగయ్య నీరటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు









**మొదటిపేజీ తరువాయి...** అదేవిదంగా కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్యకర్తలతో కలసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో ఆయా రాజకీయ పార్టీ నాయకులు, ఉద్యోగస్థులు,స్వచ్చంద సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14): డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని బిజెపి ఆద్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, అంజన్‌కుమార్‌గౌడ్ పాల్గొని పూలమాలలలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యాక్రమంలో అధ్యక్షులు రవికాంత్‌గౌడ్, సిద్దప్ప, బీరప్ప, రాఘవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు వందన, శ్వేత, ఇంద్రారెడ్డి, సునీత, శివకుమార్, ఎస్సి మోర్చా అధ్యక్షులు వినోద్, మాజీ వార్డు సభ్యులు రాజేశ్, యాదయ్య, కుమార్, రాములు, గణేష్, దేవందర్, బీమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## లిఅంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14):చౌడాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలును ఘనంగా నిర్వహించడం జరిగింది.చౌడాపూర్ అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పలువురు వివిధ పార్టీ నాయకులు,వివిధ యువజన సంఘాల నాయకులు,యువకులు,పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం జెండా కార్యక్రమం నిర్వహించి చౌడాపూర్,మందిపాల్ గ్రామంలో యువకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు,యువజన సంఘాల నాయకులు,యువకులు మాట్లాడుతూ...అంబేద్కర్ బడుగు,బలహీనవర్గాల సామాజిక సమానత్వం,హక్కుల కోసం, సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పలువురు అన్నారు. అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకొని యువకులు రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందిపాల్ వెంకట్,చౌడాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బి. శ్రీనివాస్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్,చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మఠం రాజశేఖర్,మాజీ పి ఆర్ టి యు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్,మాజీ బిజెపి పార్టీ అధ్యక్షులు బందయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభు,చౌడాపూర్ మండల అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి



కుమార్,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు భరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య,చౌడాపూర్ మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య,బాల కిష్టయ్య,మందిపాల్ అధ్యక్షులు శివకుమార్,మొగులయ్య,కొత్తపల్లి చెన్నయ్య,వీరాపూర్ రాములు,చౌడాపూర్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్,యూవజన సంఘాల నాయకులు గోపాల్,మణికంఠ,ముస్లిం సోదరులు నసీర్ ముబీన్,గ్రామ అంబేద్కర్ సంఘ సభ్యులు ఆయా గ్రామల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలను జయప్రదం చేయాలి

### ఎస్ఎఫ్ఓ వెంకటరమణారెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14) : అగ్నిమాపక వారోత్సవాలను జయప్రదం చేయాలని శామీర్ పేట ఎస్ ఎఫ్ ఓ వెంకటరమణ రెడ్డి అన్నారు. సోమవారం శామీర్ పేట పోలీస్ స్టేషన్లో అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్ లను శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్ని మాపక వారోత్సవాలను నిర్వహిస్తామని చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల ద్వారా ప్రజల్లో అగ్ని భద్రత, ప్రమాద నివారణ మరియు ఫైర్ డిపార్ట్మెంట్ సేవలపై ప్రజలకు అవగాహన పెంచడమే లక్ష్యమని చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్మారక ఊరేగింపు, అగ్ని మాపక శాఖ త్యాగాలు సేవలు ప్రజా భద్రత కోసం వారి నిబద్ధతకు నివాళులు అర్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హారిక, మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, గాదే వెంకటేష్, ఫైర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. కోటపల్లి కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ విగ్రహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ కుమార్, హుమన్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకు విజయ్ కుమార్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కావలి శాంతు కుమార్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు విజయలక్ష్మి, శివ నందం, ఉద్యోగ ఉపాధ్యాయ కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని



కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.

# పిడుగు పడి ఆవులు మృతి...



చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14): చౌడాపూర్ మండల పరిధిలోని బొర్రహేమ్య నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని టాక్ర్య నాయక్ తండాలో సోమవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి రైతు మూడవత్ గోపాల్ నాయక్ రెండు పాడి ఆవులు మృతి చెందడం జరిగింది.ఆవుల విలువ సుమారు రూ. 1.50 వేయిల వరకు ఉంటుందని రైతు గోపాల్ నాయక్ కు భారీ నష్టం జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు.స్థానిక రైతులు మాట్లాడుతూ...రైతు గోపాల్ నాయక్ దగ్గర ఉన్న రెండు పాడి ఆవులు పిడుగు పాటుకు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమన్నారు.ప్రభుత్వం బాధిత కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం కింద ఆర్థిక సహాయం అందించాలని స్థానిక రైతులు కోరారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి







పూడూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14):అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల పరిధిలోని సోమను గుర్తి గ్రామంలో అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం పాల్గొని స్థానిక నాయకులతో కలిసి నివాళులర్పించారు.కొత్తపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పాపిరెడ్డి,యువ నాయకులు ప్రవీణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కట్టెల మల్లేశం మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజలకు హక్కులను కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.అవమానాలు లెక్కచేయకుండా జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. బడుగుల జీవితాల్లో వెలుగు రావాలన్న పేదరిక నిర్మూలన జరగాలన్న విద్యతోనే సాధ్యమని సూచించారు అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం,మాజీ సర్పంచ్ సంధ్య భాస్కర్ రెడ్డి ,బహుజన నాయకులు సమాచార హక్కు చట్టం కన్వీనర్ వెంకటయ్య, నాయకులు రైస్కాన్, సుభాన్ రెడ్డి ,శివారెడ్డి ,విశ్వనాథం ,శ్రీనివాస్, సురేందర్ ,యాదయ్య ,శంకర్ ,బంధయ్య ,ప్రేమ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు...

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి వేడుకలు

పూడుర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14): అన్ని వర్గాల ప్రజల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు .సోమవారం మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమాజంలో జరుగుతున్న అసాంఘిక రుగ్మతలను రూపుమాపడానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆర్థిక రాజకీయ సమానత్వం కోసం పని చేశారని కొనియాడారు.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం న్యాయ శాస్త్రం ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని గుర్తు చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో భూభారత్ పోర్టల్ ను ప్రభుత్వం విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ,మాజీ సొసైటీ చైర్మన్లు రఘునాథరెడ్డి, నరసింహారెడ్డి ,జనరల్ సెక్రెటరీలు అజీమ్ పటేల్, శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ ,నాయకులు శ్యాంసుందర్ రెడ్డి ,శ్రీనివాస్ గుప్తా ,తాజుద్దీన్ ,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ ,సుభాష్, కొండపల్లి రమేష్ ,శ్రీనివాస్ ,ప్రేమ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




పూడుర్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 14): యువకులు సేవా మార్గాన్ని ఎంచుకొని సమాజంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని సోమన్గుర్తి స్టేజీ సమీపంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండుటెండల్లో ప్రజల దహార్తిని తీర్చాలన్న మంచి ఆలోచన అలీ కి రావడం అభినందనీయం అన్నారు.ఈ మార్గాన వెళ్లే ప్రజలకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.అంబేద్కర్ జయంతి రోజున సేవా కార్యక్రమాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. యువకులు ఆలీ నీ ఆదర్శంగా తీసుకొని పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, మాజీ సొసైటీ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య, మాజీ సర్పంచ్ కరీం, కాటం రామచంద్రయ్య,యువ నాయకులు మోయిన్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
15 ఏప్రిల్ 2025

# ప్రపంచలో కెల్ల అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశాం

★ ఫార్మా సిటీ రోడ్డులోని అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 14): భారత రాజ్యాంగాన్ని రూపు దిద్దిన మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిరస్థాయిలో నిలిచే విధంగా ఏర్పాటు చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకుని సోమవారం కందుకూరు మండలం ఫార్మాసిటీ రోడ్డులో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంబేద్కర్ పేరు చిరస్థాయిలో నిలిచేందకు సచివాలయంకు నామకరణం చేశారన్నారు. దళితులు బాగుండాలని దళిత బంధు పథకం తీసుకవచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహం దర్శనం చేయడానికి గేట్లు మూసారని బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నించగానే గేట్లు తెరిచారని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే దిశగా పని చేయాలని, అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా పనిచేయాలని సూచించారు. కర్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్,సీనియర్ నాయకులు కాకి దశరథ, డీసీసీబి డైరెక్టర్ పొట్టి ఆనంద్, ఇందిర, దేవందర్, సామయ్య, మండల కృష్ణ, సురేష్, బర్కం వెంకటేష్, నర్సింహ, బి.నవీన్, అశోక్, ప్రకాష్‌రెడ్డి, దీక్షిత్‌రెడ్డి, దామోదర్ గౌడ్, జంగయ్య, మేఘనాథ్‌రెడ్డి, జైపాల్, శ్రీహరి,వై. శ్రీనివాస్, యాదయ్య, రామకృష్ణ, అలీ, శ్రీధర్, రామాంజనేయులు, మనోహర్, ఉదయ్, రాజు, మల్లేష్, శ్రీధర్, పలు గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# మంచాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వివిధ పార్టీల నేతలు







మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14) : మండల కేంద్రంతో పాటు, మండలంలోని ఆరుట్ల, నోముల, లింగంపల్లి వివిధ గ్రామాలలో సోమవారం అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, బీఎస్పీ, నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక, సామాజిక రాజకీయ రంగాల్లో సమాన హక్కులు కల్పించి కొందరివారు కాదు అందరివాడు అంబేద్కర్ అని అన్నారు. కడు పేదరికంలో పుట్టి తన ప్రజ్ఞా పాటవాలతో స్వయంకృషితో ప్రపంచంలో అత్యుత్తమ స్థానాన్ని పొందిన మహా గొప్ప మానవతావాది విద్యావేత్త మేదావి అంబేద్కర్‌కు సాటి మరొకరు లేరన్నారు. యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ వెంకటేష్, బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, బిజెపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లచ్చిరెడ్డి, మండల అద్యక్షుడు నూకం రాజు ముదిరాజ్,

సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి రావుల జంగయ్య, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, జిల్లా అద్యక్షుడు పల్లాటి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను స్మరించుకోవాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) :ప్రతి ఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను స్మరించుకొని ఆయన చూపించిన మార్గంలో నడవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను దేశ ప్రజలు నిరంతరం స్మరించుకోవాలని, తన జీవితాన్ని పేదల కోసం త్యాగం చేశారని అలాంటి మహోన్నతమైన వ్యక్తిని ప్రతి రోజు స్మరించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆలోచన విధానాలను పాటించాలని, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్దన్, సత్యనారాయణ, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, నాయకులు బురాన్ సురేష్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# చౌదరి గూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయములో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

జిల్లేడు- చౌదరి గూడెం, మేజర్ న్యూస్:( ఏప్రిల్.15): మండల కేంద్రము లో నీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయము లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిధి గడ్డ బాబూరావు మాట్లాడుతూ భారత దేశం లో నే ప్రథమ న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం కలిగిన ఏకైక నాయకుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. ఆర్థికవేత్త గా. రాజకీయవేత్త గా. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు భారతీయుల గుండెల్లో ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి కలుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్. మాజీ




జ్పెటీసీ రాములు. సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్. ఇంద్రా నగర్ అక్రమ్. జబ్బార్. హెూటల్ అజుమరి. కొండి యా దయ. మాజీ ఎం పి టి సి లు రాములు. మన్నయ్య. భూపాల్ రెడ్డి. గుట్టం పల్లి బి. అంజయ్య. మండల యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్. జన్గిర్. నవీన్ పటేల్. వార్కల శివ రా జ్. గొల్ల శ్రీను. సద్దాం. హర్షత్. అన్వర్. జయిూర్. హైమతు. కిష్టప్ప. పాల్గొన్నారు.

# కళ్యాణం ..కమనీయం ..!

▶▶ కన్నుల పండువగా స్వామివారి కళ్యాణం

▶▶ మాజీ ఎమ్మెల్యే ఆద్వర్యంలో ఘనంగా వేడుకలు







షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14): కలియుగ దైవం ఏడుకొండల వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆద్వర్యంలో ఆయన కుమారులు మాజీ ఎంపిపి రవీందర్ యాదవ్, మురళి యాదవ్ నేతృత్వంలో కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్ పేట గ్రామంలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి కళ్యాణమహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కళ్యాణ వేడుకకు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు నాయకులతో పాటు హాజరయ్యారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిరహిస్తున్న స్వామి వారి కళ్యాణ వేడుకకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. నియోజకవర్గంలోని కొందుర్గు, కొత్తూరు, ఫరూఖ్‌నగర్, నందిగామ, కొత్తూరు, చౌదరిగూడ మండలాల నుండి నాయకులు పెద్ద ఎత్తున తరలిరావంతో ఆలయం భక్తులతో కిక్కిరిసి పోయింది. స్వామి వారి కళ్యాణం అనంతరం ప్రముఖ పండితుడు రేవల్లి రాజుశర్మ భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ లోక కళ్యాణం కోసమే కలియుగదైవమై వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహిస్తారన్నారు. ప్రతి ఏడాది ఎక్లాస్‌ఖాన్ పేట గ్రామంలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ వేడుకలకు భక్తులు స్వచ్ఛందంగా భారీ ఎత్తున తరలిరావడం ఎంతో సంతృప్తి నిస్తుందన్నారు. ఆ వే oకటేశ్వర స్వామి దయవల్ల ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని, అందరూ చల్లగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. ఈ సందర్బంగా కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులకు యువనాయకులు మురళీయాదవ్ శాలువాలతో సత్కరించారు.

# అందరివాడు బాబా సాహెబ్ అంబేద్కర్

★నందిగామలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్యేలు




నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14): భారత రాజ్యాంగ నిర్మాణంతో జాతికి దిశానిర్ధేశం చేసిన బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరి వాడని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు అన్నారు.ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలిచిందని వారు కొనియాడారు. నందిగామ మండల కేంద్రంలో సోమవారం భారతరత్న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, నాయకులు జిల్లెల్ల రాంరెడ్డి, జిల్లెల్ల బాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు, మాజీ ప్రజాప్రతినిధులు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, డి కుమార్ గౌడ్ , నాయకుల హాజరయ్యారు. ఈసందర్భంగా బాబా సాహెబ్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ,ఏకుల వెంకటయ్య, ఏఎంసి డైరెక్టర్ నర్సింహులు, దార లింగం, ప్రభయ్య, కుందారం వెంకటరెడ్డి,ఏకుల అంజయ్య, బొమ్మ గళ్ళ నర్సింలు, లింగం, శివగళ్ల సుమన్, అబ్దుల్ గని,ఏకుల రవి, పద్దతి కరుణాకర్ అన్ని పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు...



యాలాల,మేజర్ న్యూస్:(ఏప్రిల్ 14) సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వాడవాడలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు యాలాల దేవనూర్,పగిడియాల్ గ్రామంలో ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ

- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు
- బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నివాళలు అర్పించిన మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా

నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.జయంతి ఉత్సవాలలో పాల్గొని బీజేపీ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఈ సందర్భంగా మాట్లాడుతూ... పగిడియాల్ గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,స్వేచ్ఛ సమానత్వం కోసం,బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు.భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు.రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో యాలాల మండల బీజేపీ అధ్యక్షులు ఆకుల శివకుమార్,రమ్య నాయక్, పగిడియాల్ మాజీ ఎంపిటిసి రాములు,ప్రజా సంఘాలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14) : కుల్కచర్ల మండల కేంద్రంలోని దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింలు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ...డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, దిశ అడ్వైజరి కమిటీ మెంబర్



జానకి రామ్ చౌహన్, అడ్వకేట్ రాములు, మండలాల దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15) : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, గురుస్వాములు ఈశ్వరయ్య,

-దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- విషు పండుగ సందర్భంగా కుల్కచర్ల అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

సతీష్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో విషు పండుగ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పూజారి సంతోష్ కుమార్ చేతులమీదుగా కోమటి శ్రావణ్ కుమార్ అయ్యప్ప స్వామి వారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మండల కేంద్రానికి చెందిన కోమటి శ్రావణ్ కుమార్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, భక్తులు చంద్రలింగం, చంద్రయ్య, ప్రకాష్, పాత్రికేయులు శివకుమార్, విజయ్ కుమార్, గణేష్, చంద్రశేఖర్, భక్తులు మహేష్, ఆంజనేయులు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**లివేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**

తాండూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14): తాండూరు పట్టణంలో సోమవారం నాడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో గల అంబేద్కర్ విగ్రహానికి అలాగే పాత తాండూరులో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ జయంతి వేడుకలకు వేరువేరుగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోపాటు తాజా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి,తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతి గాంచిన గొప్పగొప్ప యూనివర్సిటీ లాల్లో విద్యను అభ్యసించిన మహా గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని,తాను చదివిన చదువు,తన మేధస్సు,తన ఆలోచనలను భారత దేశ ఖ్యాతిని పెంచుతూ భారతీయుల అభ్యున్నతికి ఎంతగానో ఉపయోగపడిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు.మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ ఆదర్శం అని ఆయన అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు.అలాగే బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు:డా?సంపత్ కుమార్,బాల్ రెడ్డి,ప్రభాకర్ గౌడ్,అబిబ్



లాలా తోపాటు బిఆర్ఎస్ పార్టీ నేతలు:శ్రీనివాస్ చారి,నర్సింహులు,వెంకట్ రెడ్డి,రాజు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# కోటపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. కోటపల్లి కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ విగ్రహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ కుమార్, హుమన్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకు విజయ్ కుమార్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కావలి శాంతు కుమార్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు విజయలక్ష్మి, శివ నందం, ఉద్యోగ ఉపాధ్యాయ కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.

## భారత రాజ్యంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి

**అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన**

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



యాలాల మేజర్ న్యూస్:(ఏప్రిల్ 14) మండలం అగ్గనూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహనికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ....భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు.రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షులు భీమయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం ముదిరాజ్,మాజీ సర్పంచ్ అగ్గనూర్ భీమప్ప, కలాల్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# అంబేద్కర్ అడుగు జాడల్లో ముందుకు

**లిప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం**



తాండూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14):రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ఆయన అడుగు జాడల్లో ముందుకు సాగుదాం అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నాడు తాండూరు లోని అంబేద్కర్ చౌక్ లో గల అంబేద్కర్ విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ....మహనీయులను స్మరించడమెకాదు అంబేద్కర్ సూచించిన మార్గంలో నడచి ఆయన కలలు గన్న నవభారతన్ని నిర్మించుకుందాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కరణ మ్ పురుషోత్తం రావు, గడ్డల రవీందర్, మాజీ కౌన్సిలర్ శ్రీమతి పర్మిళ, నేతలు ఖావి, కేశవ్, రఘు, పునీత్, భగవాన్, సిద్దు, శేఖర్, తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
15 ఏప్రిల్ 2025

# భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయుల పేరు ను చిరస్థాయిగా నిలపాలి

## ★బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్14):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయులు. వారి పేరు చిరస్థాయిగా నిలిపేందుకు గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్‌కు ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టారు అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించారు. కానీ, నేటి ప్రభుత్వం గేట్లు మూసి ప్రజలకు దర్శనాన్ని నిరాకరించిందనీ ఆమె తెలిపారు. నిన్న ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నేతలు ప్రశ్నించగానే గేట్లు తెరచడం జరిగింది పేర్కొన్నారు. ఇది అత్యంత దురదృష్టకరం, ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే దిశగా పనిచేయాలని, బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతున్నాను,అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల బీరప్ప, అర్కల భూపాల్ రెడ్డి, అనిల్ యాదవ్, దీప్లాల్ చౌహాన్ రామిడి రామిరెడ్డి,, మదారి రమేష్, విజయ్ , జోజి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, పలువురు నాయకులు మహిళా నాయకురాలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి -బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) ః డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజుభూపాల్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని పేదల కోసం త్యాగం చేశారని, అలాంటి మహోన్నతమైన వ్యక్తిని ఆయన పుట్టిన రోజున స్మరించుకోవడం దేశం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆలోచన విధానాలను పాటించాలన్నారు. ప్రతి పౌరుడు ఆయన ఆడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. చదువుకోవడం వల్ల ఆలోచనా శక్తి పెరుగుతుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్, మండల పార్టీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులుగౌడ్, శర్వలింగం, కుంచం శ్రీనివాస్, మాణిక్యరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆశోక్, పత్తి సత్యనారాయణ, బురాన్ విఠలయ్య, బాల్‌రెడ్డి, కృష్ణమోహన్, నితీష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



నివాళులర్పించిన నాయకులు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, యువజన నాయకులు మద్దెల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు - అంబేద్కర్ ఆశ సాధనకు కృషి చేయాలి...





మొయినాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14) బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ప్రపంచం లోని అతిపెద్ద లికిత పూర్వక రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా జరిగాయి మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమైత్ నగర్ అజీజ్ నగర్ మొయినాబాద్ చౌరస్తాలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ తో పాటు అన్ని పార్టీలకు అన్ని పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అంబేద్కర్ సేవలు ఆయన త్యాగాలు వెలకట్టలేని వని అన్నారు ఏ దేశంలో లేని వివక్ష భారతదేశంలో మనువాదులు బడుగు బలహీన వర్గాలను పశువుల కంటే హీనంగా చూసి హింసించిన రోజుల భారత రాజ్యాంగంతో బడుగు బలహీన వర్గాలకు విముక్తి కలగజేసిన మహానేత అని ఆయన కొనియాడారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటు హక్కుతో దేశ భవిష్యత్తును నిర్ణయించే హక్కు కల్పించారన్నారు ఉద్యోగాల్లోనూ రాజకీయాల్లోనూ అని రంగాల్లో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ బలహీనవర్గాల్లో వెలుగు నింపిన ప్రదాత అని పేర్కొన్నారు అప్పారెడ్డి గూడ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఐ పవన్ కుమార్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు సిఐ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ముఖ్యంగా యువత చదువుపై దృష్టి సారించి సమ సమాజ స్థాపన కొరకు పాటుపడి తమ భవిష్యత్తును కాకుండా భావితరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు కాంజర్ల శేఖర్ రాజ్ పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు జవంత్ కొంపల్లి అనంతరెడ్డి డప్పు రాజు షాబాద్ ప్రవీణ్ ముదిగొండ రవి యాదవ్ హిమాయత్ నగర్ ఉప సర్పంచ్ శ్యామ్ రావు పూసల పరమేష్

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 14 ) :షాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా షాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గ్రామ యువకులు, రాజకీయ నేతలు పాల్గొని పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ పామెన భీమ్ భరత్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశమళ్ళ ఆంజనేయులు,బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ యాదవ్,షాబాద్ మాజీ జెడ్పిటిసి జడల రాజేందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. మన దేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద రాజ్యాంగ దేశంగా అవతరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం చైర్మన్ సతీష్, కమిటీ మెంబర్లు, యువజన సంఘం సభ్యులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, అన్ని పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

## బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెబాబయ్య



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14): దేశంలో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెబాబయ్య అన్నారు.సోమవారం గావ్ చలో భస్తీ చలో కార్యక్రమంలో భాగంగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో బీజేపి నాయకులు విస్తృతంగా పర్యటించారు. కేంద్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అనే విషయాలపై పర్యవేక్షించే కార్యక్రమానికి హాజరైన బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెబాబయ్య మాట్లాడుతూ నేడు గ్రామాలలో సంక్షేమ పతకాలు తొంబై శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కొనసాగుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కేంద్రం ఖర్చు పెడుతున్న నిధులు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా లేదా తెలుసుకోవడం కోసమే బీజేపి అదినాయకత్వం గావ్‌చలో భస్తి చలో కార్యక్రమాన్ని ప్రారంబించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపి అధ్యక్షుడు పిట్టల సురేష్, బీజేపి జిల్లా అధికార ప్రతినిధి వెంకటే ష్ గుప్తా, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యెంకనోళ్ల వెంకటేశ్, ప్రశాంత్ ముదిరాజ్, జిల్లా గిరిజన మోర్చా నాయకులు వినోద్, నాయకులు సార అంజయ్య గౌడ్, పిల్లి బాబు, మల్లెల ఆనంద్, అంబటి శివకుమార్, రవి, శ్రీకాంత్, రామకృష్ణ, పవన్, ప్రశాంత్, సుమన్, వెంకటేష్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో రైతులకు మేలు

## ★మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 14): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం రైతులకు మేలు అని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. కందుకూరు రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన టీవీ కార్యక్రమాన్ని జంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్ కుమార్, ఏఈవో రాజు, రైతులతో కలిసి వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ చట్టంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతులకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# డా.బీ.ఆర్ అంబెడ్కర్ 134వ జయంతి వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 14): జిల్లెలగూడ చెరువు కట్ట సమీపంలో ఉన్న డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం చేసిన జయంతి కార్యక్రమం లో పూల మాల వేసి అంబేద్కర్ కి నివాళులు అర్పించిన ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి , జనరల్ సెక్రటరీ వంటేరు నర్సింహ్మా రెడ్డి, కార్యవర్గ సభ్యులు జె మల్లారెడ్డి,శాంతమూర్తి, హరిబాబు , వెంకటయ్య ,శివకుమార్ , ఓం కుమార్ ,సుధా కేశవ్ , పద్మ చారి , వెంకటేశ్వర్లు, శ్రావణ్ కుమార్ రెడ్డి, వర్మ ఈ ఉత్సవాలకు ఫెడరేషన్ ను ఆహ్వానించిన ఉత్సవ కమిటీ సభ్యులు గజ్జల రామచందర్ , వై శ్రీను గడ్డం జగన్,గౌరీ శంకర్, దండు మహేందర్ లకి ఫెడరేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు



### తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14):భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు తాండూరు మండలంలో ఘనంగా నిర్వహించారు.తాండూరు ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి గౌతాపూర్ అంతారం గ్రామంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ అన్ని అవలంబిస్తూ యువతకు స్ఫూర్తిగా, రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం బలని పలు రిజర్వేషన్లు వివిధ కులాల వారు పొందుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పటేల్ సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్నె నాగప్ప, రామచంద్ర రెడ్డి, శకుంతల, మల్లారెడ్డి, బాల్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్, టౌన్ ప్రెసిడెంట్ హబీబ్ లాల్, ప్రభాకర్ గౌడ్, హర్షవర్ధన్ రెడ్డి, జగదీష్, ప్రవీణ్ గౌడ్, మహేశ్వర్ రెడ్డి హరీశ్వర్ రెడ్డి పురుషోత్తం రెడ్డి, గ్రామస్తులు మైసప్ప, నడిమింటి వెంకటేష్, మ్యాతరి వెంకటేష్, అంబేద్కర్ యువ ప్రభంజనం యువజన సంఘం నాయకులు శివరాజ్, శ్రీకాంత్, మల్లప్ప ఏం అశోక్, ఎం హరి కుమార్, ఎం అజయ్, కొన్నింటి నందు, కొన్నింటి వెంకటేష్, కొనింటి లక్ష్మప్ప, నడిమింటి యాదగిరి, బాలాజీ, తిరుపతి, శ్రీనివాస్, జన్య మహేష్, మహేష్ గౌడ్,పవన్, మధు, చంద్రప్ప,నర్సప్ప,బసంత్ రెడ్డి, శంకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### పాల్గొన్న పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి ,మేజర్ న్యూస్( ఏప్రిల్ 14): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకార్యాలయలో ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు పర్యటించి వారి రాజ్యాంగాలను పరిశోధించి ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ మనకు అందించారని, దళితులకు రిజర్వేషన్ కల్పన వంటి విప్లవాత్మక అంశాన్ని రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు.ఇది కేవలం సమాజంలో ఉన్న అసమానతలను దూరం చేయడానికి అని ఆయన చెప్పుకొచ్చారు. అనగారిన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన నాడే అంబేద్కర్ కల సాకారమవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి



రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ప్రభు,బాలరాజు,యాసారం శ్రీనివాస్, గడీల జగన్ రెడ్డి,జిలాని పాషా,మల్లం వెంకటేష్ గౌడ్,అశోక్,సతీష్,కిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తి డా బి ఆర్ అంబేద్కర్...



### ఏఎంసీ చైర్మన్ బొమ్మల పల్లి నరసింహులు యాదవ్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా మూడు చింతల పల్లి మండలం కేశవరం గ్రామంలో ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నరసింహులు యాదవ్ మాట్లాడుతూ.....

భావితరాలకు స్ఫూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉడతల బలరాం గౌడ్, మామిళ్ల మల్లేష్ యాదవ్, గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కనుకల సాయికుమార్ యు.కృష్ణ గౌడ్, శ్రీశైలం యాదవ్, ఉడతల రాములు గౌడ్, నరేందర్ గౌడ్ వీరస్వామి శ్రీరాములు గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లిలో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



యాలాల మేజర్ న్యూస్:(ఏప్రిల్ 14) మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.యువజన సంఘాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు నాయకులు స్వేచ్ఛ సమానత్వం కోసం,బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు.రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శేఖర్,ఆశప్ప,మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి,విజయ్ కుమార్,వెంకట్ రాములు,చంద్రప్ప,మోహన్ రెడ్డి,శాంతప్ప తదితరులు పాల్గొన్నారు,

## రాజ్యాంగ నిర్మాత ప్రతి ఒకరికి ఆదర్శం...



యాలాల, మేజర్ న్యూస్:(ఏప్రిల్ 14) రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.సోమవారం బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా యాలాల మండల దేవనూరు గ్రామంలో డాక్టర్ అంబేద్కర్,ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నేటి యువత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో మేట్లి ఆశన్న,మాజీ ఎంపీటీసీ మంత్రి వెంకటయ్య, బీజేపీ మండల అధ్యక్షులు శివకుమార్,మేట్లి కృష్ణ, ప్రవీణ్ కుమార్,వెంకటయ్య గౌడ్, దళిత సంఘాల నాయకులు,కేవీపీస్ మల్కయ్య ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు మాల్ రెడ్డి,పటేల్ రెడ్డి, శేఖర్ రెడ్డి,బస్వరాజ్,శ్రీనివాస్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

### వికారాబాద్ ఏరియా పశు వైద్యశాలలో

# ఘనంగా అంబేద్కర్ జయంతి




వికారాబాద్,మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 14): వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరియా పశు వైద్యశాల లో సోమవారం వారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాశాల సహాయ సంచాలకుడు డాక్టర్ కె.పూర్ణచంద్రరావు అంబేద్కర్ చిత్ర పటానికి పూల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది హాజీ, అశోక్, మున్నప్ప, జగన్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(ఏప్రిల్ 14): దౌల్తాబాద్ మండల కేంద్రం లో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా మహనీయుడు అందించిన సేవలను స్మరించుకుంటూ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ... అంబేద్కర్ అందరివాడు కొందరు వాడు కాదన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప,కాంగ్రెస్ నాయకులు కోట్ల హన్మంతు,మాజీ సర్పంచ్ శిరీష రమేష్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓలిగిరి మహిపాల్ ,మాజీ ఉప్ప సర్పంచ్ కుర్మనీ సరోజ కృష్ణ, భీములు,నరేందర్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్, పట్టణ అధ్యక్షులు మలే అంజి,మూతుల రాజు,అంజి,ఉమర్ ,సూరారం సాయిలు, కొడవటి అంబయ్య,శ్రీనివాస్, సిద్దప్ప ,మధు బోడి భీములు ,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ గ్రామంలో ఘనంగా

## డా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్14) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో బి జె ఆర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు కటికలు గోపి, మాజీ ఉపసర్పంచ్ కటికల వైద్యనాథ్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, చిత్తయ్యగౌడ్,క్యాతం మధు కృష్ణ,శ్రీనివాస్ చారి,సింగం నర్సింగ్ రావు, పారుపల్లి జహంగీర్, ఎల్లం

బందెల యాదగిరి, డప్పు సురేష్, బి జె ఆర్ యూత్ అధ్యక్షులు పి గోపాల్, ఉపాధ్యక్షులు కొత్త సురేష్,కార్యదర్శి నరసింహులు మరియు బి జె ఆర్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కారు లాక్‌పడి ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) ః మేనమామ పెళ్లి కోసం వచ్చి మేనకోడళ్లు అనంతలోకాలకు వెళ్లిన సంఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపాలిటీ వార్డు దామరిగిద్దలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... చేవెళ్ల మండలం పామెన గ్రామానికి చెందిన కావలి వెంకటేష్(సచిన్),జ్యోతి దంపతులకు ముగ్గురు కూతుర్లు, షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన మహేందర్, ఉమారాణి దంపతులకు కుమారుడు, కూతురు ఉన్నారు. ఈనెల 30న మేనమామ రాంబాబు పెళ్లి ఉండటంతో నాలుగు రోజుల క్రితం తల్లితో కలిసి పిల్లలు దామరిగిద్ద గ్రామానికి వచ్చారు. సోమవారం మధ్యాహ్నం 12ః30గంటల సమయంలో తన్మయశ్రీ(5), అభినయశ్రీ(4) మేనమామ కారు ఐ10లో ఆడుకుంటున్నారు. మరో ఇద్దరు పిల్లలు మరోచోట ఆడుకుంటున్నారు. తన్మయశ్రీ, అభినయశ్రీ కారులో ఎక్కి ఆడుకుంటుండగా కారు డోరు లాక్ పడింది. పిల్లలు ఆడుకుంటున్నారని కుటుంబ సభ్యులు పనిల్లో మునిగిపోయారు. మధ్యాహ్నం 2గంటల సమయంలో పిల్లలు కనిపించడం లేదని చూడగా కారులో అపస్మారకస్థితిలో పడి ఉన్నారు. వెంటనే పిల్లలను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగ వైద్యులు పరీక్షించడంతో అప్పటికే మృతి చెందారని నిర్ధారించారు. చిన్నారులిద్దరికి ఊపిరి అందకపోవడంతో కారులోనే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆడుకుందాం లే చెల్లి అంటూ అక్కళ్ల రోధనలు



చిన్నారులిద్దరు చనిపోయిన విషయం తోటి అక్కచెల్లెళ్లకు తెలియకపోవడంతో ఆడుకుందాం లే చెల్లి అంటూ తోటి అక్కచెల్లెళ్ల రోధనలు పలువురిని కంటతడి పెట్టించాయి. మా చెల్లిని కాపాడంటూ ఆసుపత్రి సిబ్బందిని కాళ్లవేళ్లపైపడి బ్రతిమిలాడిన చిన్నారుల రోధనలు పలువురిని కన్నీరు పెట్టించాయి. ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో పామెన, సీతారాంపూర్ గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా బీఎస్పీ ఆవిర్భావ దినోత్సవం



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14) : మండల కేంద్రంలో సోమవారం బహుజన సమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ అధ్యక్షుడు వంగల కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు మాట్లాడుతూ..రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డపై నీలి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మహనీయులు పూలే, అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం పనిచేస్తున్న పార్టీ ఏదైనా ఉందా అంటే అది ఒక్క బీఎస్పీ మాత్రమేనని తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండె శ్రీనివాస్, బంగారుగళ్ల మహేందర్, కొండ్రు రఘుపతి, మంద రాజు, పట్నం రమేష్, రాజు, సీనియర్ నాయకులు గోపగల్ల దాస్, ఈశ్వర్, అశోక్ , జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా మేడ్చల్‌లో...

### వజ్రేష్ యాదవ్: "అంబేద్కర్ ఆశయాలను సాధించడం మాత్రమే ఆయనకు నిజమైన నివాళి

కీసర,మేజర్ న్యూస్, (ఏప్రిల్ 14): మేడ్చల్ నియోజకవర్గంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, "అంబేద్కర్ దేశంలోని అణగారిన వర్గాల కోసం అశాజ్యోతిగా నిలిచారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే మనం మన హక్కులు, అవకాశాలను పొందుతున్నాం. ఆకలి, అసమానతలేని సమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషి మనందరికీ ప్రేరణ. ఆయన ఆశయాలను సాధించడం మాత్రమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి" అని అన్నారు. జయంతి వేడుకలు ఘట్కేసర్ మున్సిపాలిటీ, కీసర మండలాల్లో జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాంజలి అర్పించిన అనంతరం, స్థానిక నాయకులతో కలిసి జయంతి సభలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బి.బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పావని




జంగయ్య యాదవ్, కీసర మండల అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, కీసర మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రెడ్డి, కీసర గ్రామ అధ్యక్షులు రవి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు...

**మొదటి పేజీ తరువాయి :** తన చుట్టూ ఉన్న సమాజానికి వెలుగులు పంచిన మహనీయుడు బాబాసాహెబ్ అన్నారు.ఈరోజు దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటాను పొందుతూ, రాజకీయ రంగాలలో కీలకమైన పదవులలో ఉంటున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ గారే కల్పించిన రిజర్వేషన్లు మాత్రమేనని,ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే నేను ఈ రోజు రాష్ట్రంలో అత్యున్నత పదవి అయిన శాసనసభ సభాపతి అయ్యాను.భారతదేశంలో ఉన్న భిన్నత్వం ప్రపంచంలో ఏ దేశంలో లేదు . భిన్న కులాలు, విభిన్న భాషలు, భిన్న జాతులు, భిన్న మతాలు భిన్న సంస్కృతులు ఉండడం వల్ల మన రాజ్యాంగం రాయడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని, ప్రపంచంలోని దాదాపు 60 ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలను పరిశీలన చేసి అతి విలువైన మన రాజ్యాంగాని రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించడం జరిగిందని తెలిపారు.అణగారిన వర్గాల ప్రజలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో నడవడానికి డా. బీ. ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు ఒక కారణమని ఆయన తెలిపారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చే శక్తి

# ఎవరికీ లేదు

**మొదటి పేజీ తరువాయి :** నరేంద్రమోదీ ప్రభుత్వం పంచతీర్థంగా ఐదు ప్రధాన ప్రాంతాలను అభివృద్ధి చేసి అంబేద్కర్ గారి ఆత్మసంతృప్తికి తోడ్పడింది," అని తెలిపారు. "జయంతి అంటే కేవలం పూలదండలు కాదు. ఆయన ఆలోచనలు, విలువలు, సమానత్వం కోసం ఆయన కలలు గన్న సమాజాన్ని నెరవేర్చే దిశగా మనం ప్రయాణించాలి. దేశ సంపద అందరికీ అందేలా చూడాలన్నదే ఆయన కల," అని ఈటల రాజేందర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు చీర్యాల మాజీ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల రెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు గౌరారం జగన్ గౌడ్, మెట్టు కృష్ణ యాదవ్, సముద్రాల కృష్ణ గౌడ్, చినింగని సుధాకర్, బోడ శ్రీనివాస్, నల్ల వెంకట్ రెడ్డి, కోల బాలరాజు యాదవ్, మెట్టు మహేందర్ యాదవ్, కోల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్‌కి నివాళులు..



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ః రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్ లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పుప్పాలగూడా లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఎదురుగా, శివాజీనగర్ కమ్యూనిటి హాల్‌లో, శివపురి కాలనీలో ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మున్సిపల్ అధ్యక్షులు జితేందర్ పాల్గొని పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామక్రిష్ణారెడ్డి, యాలల నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్, సాయిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు ముత్యాలు, పురుషోత్తం, అహ్మద్ షాఖాన్, బుద్దోలు శ్రీరాములు, శైలజ, పెండ్యాల మల్లేష్, నార్సింగ్ కమిటి డైరెక్టర్ లక్ష్మీ శ్రీ, కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, మహేష్‌రెడ్డి, రాజు, రవికాంత్, నరేందర్, పృధ్విరాజ్, కుమార్, రమేష్, అఖిల్, శరత్, అర్జున్, చిరంజీవి, అశోక్, సావిత్రి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల నిరసన ర్యాలీ

### వక్ఫ్ బోర్డ్ చట్టం రద్దుపై అభ్యంతరం




కీసర,మేజర్ న్యూస్, (ఏప్రిల్ 14) : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వఖ్ బోర్డ్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి కీసర మండలం మైనారిటీ సంఘం ఆధ్వర్యంలో నిరసన, ర్యాలీ కార్యక్రమం చెప్పటారు. మైనార్టీ హక్కు వక్ఫ్ చట్టం దాని సైతం కేంద్రం తొలగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మైనారిటీలకు కేంద్ర ప్రభుత్వం మద్దతుగా ఉంటుంది అంటూనే మతపరమైన రాజకీయాలు చేస్తుండటం సిగ్గుమాలిన చర్యని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల సంఖ్య ఎంతుందో కేంద్ర ప్రభుత్వంకు పూర్తిఅవగాహన ఉందన్నారు. వక్ఫ్ బోర్డ్ చట్టం రద్దు బిల్లు కేంద్రం వెన్నక్కితీసుకోకపోతే కేంద్ర ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో అబ్దుల్ ముగ్ని, ఫరీద్, అష్రాఫ్, అన్వర్, ఫైజల్, నిషర్, నజీర్, ముజామిల్, సోహెల్, షాహీద్, అబ్దుల్ రెహ్మాన్,ఇస్మాయిల్, మహ్బూబ్, మహ్మద్ అజామ్, శైఫ్, జునైద్, అబ్దుల్ రెహ్మాన్, అఫ్జల్ ఇమ్మామ్, అన్వర్ ఇమామ్, షేక్ ఇస్మాల్ పలువురు పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాలకు స్వేచ్ఛ,స్వాతంత్రాన్ని అందించిన

## గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్...

మేడిపల్లి మేజర్ న్యూస్ ఏప్రిల్ 14 : తన కలంతో భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు,బలహీన వర్గాలకు స్వేచ్ఛ,స్వాతంత్రాన్ని అందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టీపీసీసీ పిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని బోడుప్పల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐజెయు నాయకులు వాస్తవాలు గుర్తించి మాట్లాడాలి

- జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడేముందు చేవెల్ల ప్రగతి రిసార్ట్ మహసభ సాక్షిగా మిమ్మల్ని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకున్నదెవరో ముందుగా స్పష్టతనివ్వాలి
- ఐజెయు సభ్యులను కాదని మీకు మీరే అధ్యక్ష కార్యదర్శులుగా ప్రకటించుకొని దశాబ్ధాల కాలంగా యూనియన్‌లో కొనసాగిన మాకు అవగాహన లేదనడం అవివేకం
- టియుడబ్లుజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ప్రకటనపై మండిపడ్డ ఆ సంఘానికి రాజీనామా చేసిన టిడబ్లుజెఎఫ్ నాయకులు





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14): టియుడబ్లుజె (ఐజెయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా తమకు తామే చెప్పుకుంటున్నవారు వాస్తవాలు గుర్తించి మాట్లాడితే బాగుంటుందని ఆ సంఘానికి రాజీనామా చేసి టిడబ్లుజెఎఫ్ సంఘంలో చేరిన సీనియర్ పాత్రికేయులు దర్వుల శంకర్, రాచాలపల్లి నర్సింహ్మలు హితవుపలికారు.దశాబ్ధాల కాలంగా టియుడబ్లుజె (ఐజెయు) సంఘంలో సభ్యత్వం కలిగి క్రియాశీలకంగా పనిచేసిన జిల్లాలోని పలు ప్రధాన పేపర్ల బ్యూరో ఇన్ చీఫ్‌లతో పాటు వందలాది మంది మండల స్థాయి జర్నలిస్టులు మండల స్థాయి మొదలు డివిజన్, జిల్లా స్థాయిల్లో అనేక ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాల్లో భాగస్థులైనప్పటికి వారి బాగోగులను టియుడబ్లుజె (ఐజెయు) జిల్లా నేతలు ఏనాడు పట్టించుకోలేదని వారు విమర్శించారు. ఈ మేరకు టియుడబ్లుజె (ఐజెయు)కు ఇటీవలే రాజీనామా చేసిన ఆమనగల్లు పూర్వపు పంచాయతి పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన వివిధ దినపత్రికల రిపోర్టర్లు సోమవారం ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ టియుడబ్లుజె (ఐజెయు) సంఘం జర్నలిస్టుల సమస్యలపై ఉధ్యమించి హక్కులు సాధిస్తున్నందన్న నమ్మకంతో ఆమనగల్లు బ్లాక్ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన సుమారు 40 మంది రిపోర్టర్లు వారి వారి మండల స్థాయిలలోనే కాకుండ డివిజన్, జిల్లా స్థాయిల్లో అనేక ఆందోళనలు, నిరసనలు, ధర్నాల్లో పాల్గొనడం జరిగిందని తెలిపారు. కానీ ఆ సంఘం జిల్లా నాయకత్వం ఏనాడు మండల స్థాయి రిపోర్టర్ల సమస్యలను పట్టించుకోకపోవడంతో ఆ సంఘంలో కొనసాగుతున్నట్లు చెప్పురకోవడానికి సైతం సిగ్గుపడ్డారని, ఈ విషయం పలుమార్లు యూనియన్ జిల్లా నేతల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేకపోవడంతో విసుగుచెంది తమ నాలుగు మండలాలే కాకుండ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 160 నుండి 200 మంది రిపోర్టర్లు ఇటీవలే టిడబ్లుజెఎఫ్ సంఘంలో స్వచ్ఛందంగా చేరినట్లు శంకర్, నర్సింహ్మలు వివరించారు. అయితే తమ చేరికపట్ల టియుడబ్లుజె (ఐజెయు) అధ్యక్ష, కార్యదర్శులుగా చెప్పుకొంటున్న వారు తాము ఐజెయులో సభ్యులమే కాదని, తమకు జర్నలిస్టుల సమస్యలపై అవగాహననే లేదని, తాము ఏనాడు ఆ యూనియన్ కార్యాలయ మెట్లు ఎక్కలేదని ప్రకటించడం చూసి నవ్వుకుంటున్నట్లు వారు వివరించారు. దశాబ్దాలుగా తాము పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ టియుడబ్లుజె (ఐజెయు)లో కొనసాగిన విషయం ఓ రాజకీయపార్టీకి చెందిన మాజీ మంత్రివద్ద వ్యక్తిగత సహాయకులుగా పనిచేసినవారికి ఎలా తెలుస్తుందని, అసలు జర్నలిస్టుల సమస్యలు, హక్కులపై అలాంటి వారికి ఎలా అవగాహన ఉంటుందని దర్వుల శంకర్, రాచాలపల్లి నర్సింహ్మలు ప్రశ్నించారు. తమకు తామే రంగారెడ్డి జిల్లా టియుడబ్లుజె ( ఐజెయు) అధ్యక్ష, కార్యదర్శులుగా చెప్పుకుంటున్నారని, వారికి ఆ సంఘంలో ప్రస్తుతం సభ్యత్వం కలిగిన జర్నలిస్టులు జిల్లాలోని ఏ ఏ మండలాల్లో ఎంతమంది వున్నారో కనీస అవగాహన కూడ లేదన్నారు. గతంలో బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో జరిగిన ఐజెయు మహసభలో శ్రీకాంత్‌రెడ్డిని రెండో పర్యాయం జిల్లా అధ్యక్షులుగా, మిగతా కార్యవర్గాన్ని తమ అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, కానీ గత మార్చి నెల 11న శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూరు ప్రగతి రిసార్ట్ లో జరిగిన మహసభకు తామందరం ఉదయం 10-30 గంటలకు వచ్చి సాయంత్రం 5-30 గంటల వరకు మహాసభలో పాల్గొన్నప్పటికి మాతో పాటు జిల్లాలోని వివిధ మండలాల రిపోర్టర్‌లు అక్కడి నుండి వెళ్ళాక అదేరోజు రాత్రి ఐజెయు జిల్లా అధ్యక్షులుగా , కార్యదర్శిగా వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రకటించుకోవడం ఎంతవరకు కరెక్టో వారే తెలుపాలని శంకర్, నర్సింహ్మలు కోరారు.ఇప్పటికైనా టియుడబ్లుజె( ఐజెయు) అధ్యక్ష, కార్యదర్శులుగా చెప్పుకుంటున్నవారు ఆ సంఘం నుండి ఇటీవలే టిడబ్లుజెఎఫ్‌లో చేరినవారి గురించి వాస్తవాలు గుర్తించి మాట్లాడితే బాగుంటుందని శంకర్, నర్సింహ్మలు హితవుపలికారు. ఈ కార్యక్రమంలో వార్త రిపోర్టర్లు కోట్ల వెంకటేష్ , వి.తిరుపతయ్య గౌడ్ , చంద్రశేఖర్, సాక్షి రిపోర్టర్లు మసున ఆనంద్ కుమార్, దిశ జర్నలిస్టులు నరేష్ , చంద్రకుమార్, మహేష్, సూర్య రిపోర్టర్లు చంద్రశేఖర్, తిరుపతయ్య, లక్ష్మణ్, నవతెలంగాణ రిపోర్టర్లు యూనూస్, యాదగిరి, కాలే శేఖర్, వివిధ పత్రికల రిపోర్టర్లు గణేష్, శేఖర్, రాజు, విజయ్ , రాజేందర్, తూర్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి.. కమిషనర్ సరస్వతి

★బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు





బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 14): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి బడంగ్ పేట్ కార్యాలయంలో కార్పొరేషన్ చౌరస్తాలో నున్న ఆయన విగ్రహానికి పూల మాల వేసి నీవాళు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ సరస్వతి మాట్లాడుతూ... మహనీయుని ఆశయాలు ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు అనడానికి నిదర్శనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆయన న్యాయవాది, ఆర్థికవేత రాజనీతజ్ఞుడు సంఘసంస్కర్త రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ అడుగు జాడల్లో నడుద్దామన్నారు. తాడిత, పిడత వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్, ప్రపంచ విజ్ఞాన శిఖరంలో 32 డిగ్రీలు కలిగి ఉన్నటువంటి మహోన్నత విజ్ఞాన స్వరస్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ శ్యాంసుందర్, మేనేజర్ నాగేశ్వరరావు, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వి. యాదగిరి, సీనియర్ అసిస్టెంట్లు అనుష,మమత రెడ్డి వార్డ్ ఆఫీసర్లు, కార్పొరేషన్ వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లవారిపల్లిలో పిడుగుపాటుకు ఆవు మృతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14): మాడ్గుల మండలం నల్లవారిపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పిడుగుపాటు సంభవించి గ్రామానికి చెందిన బాలగోని చంద్రయ్యగౌడ్‌కు చెందిన ఆవు మృతిచెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చంద్రయ్యగౌడ్ పొలం వద్ద కట్టి వుంచిన ఆవు భారీ ఈదురుగాలుల వర్షానికి పిడుగుపాటు సంభవించడంతో ఆవు అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతిచెందిన ఆవు విలువ సుమారు 40వేల రూపాయలు ఉంటుందని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపి పిడుగుపాటుతో ఆవును కోల్పోయిన బాధిత రైతు బాలగోని చంద్రయ్యగౌడ్‌ను ప్రభుత్వపరంగా ఆదుకునేలా చూడాలని స్థానికులు కోరారు.

# అంబేద్కర్ కృషి మరువలేనిది

★టీపీసీసీ కార్యదర్శి వై.అమరేందర్‌రెడ్డి



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 14): దేశంలో అసమానతలు రూపుమాపడంలో బాబా సాహెబ్ అంబేద్కట్ సేవలు మరువలేనివని టీపీసీసీ కార్యదర్శి వై.అమరేందర్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకుని సోమవారంబడంగ్‌పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో విజయ్, బాలకృష్ణ, రామస్వామి, అంజనేయులు, రాజేష్, ఠాకూర్, నాగార్జున, శేఖర్, దయానంద్, పవన్‌కుమార్, శంకరయ్య, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అమృతనాయుడు, ఇంద్ర, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాణ సృష్టికర్త, అణగారిన ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

★ మీర్ పేట్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముఖేశ





బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్14): భారత రాజ్యాంగ సృష్టికర్త అణగారిన ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మీర్ పేట్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి కొనియాడారు. బాలాపూర్ చౌరస్తా, మీర్ పేట్ చౌరస్తా లలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు..రాజ్యాంగం అంటే ఒక పుస్తకం కాదని, ప్రజల బ్రతుకులను మార్చే గ్రంథమని, ఎన్నో కష్టాలను అవమానాలను ఎదుర్కొని సమాజంలో అసమానతలు రూపుమాపి అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞాన జ్యోతులు వెలిగించి ఓటు అనే ఆయుధాన్ని మనకిచ్చి రిజర్వేషన్లు కల్పించి చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందని యువతను మేల్కొల్పిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. జ్ఞానం వైపు దారి చూపుతూ మనందరికీ స్వేచ్ఛ వాయువులు అందించిన మేధావి అని మనమంతా భారతీయులమని కులమత జాతి వర్ణాలకు తావులేని భారతావనిలో నా ప్రజలు జీవించాలని కోరుకున్న గొప్ప తత్వవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జయంతి సందర్భంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తంగి కోడూరు సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు ఏ. భీమరాజు, కీసర కృష్ణారెడ్డి, లీలా రవి నాయక్,ఇంద్రావత్ రవి నాయక్, ఎడ్ల మల్లేష్, యాదవ్, ముదిరాజ్ వరికుప్పల బుచ్చి రాములు, ధ్యాసాన్ని తిరుపతిరెడ్డి కాసోజు అర్పిత హరిత రెడ్డి, మల్లికార్జున్, విక్కీ సాగర్, రవికుమార్, గోలి శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సాధు వేణుగోపాల్ రెడ్డి, నగేష్, ప్రమోద్, భాస్కర్, పోలే రాజు, యాదగిరి, హనుమంతు, వెంకట్ ప్రసాద్, బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దిన్ అమేద్**

జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 14): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రాష్ట్రంలోశాంతి భద్రతలు క్షీణించాయని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దిన్ అమేద్ అన్నారు. సోమవారం ఆయన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో డ్రగ్స్ విక్రయాలు, మత కలహాలు పెరిగాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ శాంతి భద్రతలకు విఘాతం కలిగలేదని, సంఘ విద్రోహ శక్తులపై ఉక్కుపాదం మోపారని అనానరు. శాంతి భద్రతలో అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా డాక్టర్. బీ.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 14): ప్రపంచ మేధావి, న్యాయ కోవిధులు, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలను సోమవారం కందుకూరు మండల కేంద్రం, గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. కందుకూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు.

★బీఆర్.అంబేద్కర్ 134 జయంతని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కందుకూరు మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, పెద్ద రామయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి,ప్రశాంత్ కుమార,సత్యనారాయణ,సరికొండ పాండు, యూత్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, డిల్లీ శ్రీధర్,అజీజ్, వరి కుప్పల బాబు, బుక్క ప్రశాంతి పాండురంగారెడ్డి, జగన్, కత్తుల వెంకటేష్, గుండ్ర సుధాకర్‌రెడ్డి,జగదీష్, వెంకట్‌రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

★అంబేద్కర్ ఆశాయాలను కొనిసాగించాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డిలు అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కందుకూరు మండల కేంద్రం, కొత్తూర్ గేట్‌లో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లె కృష్ణ గౌడ్, జిట్టా రాజేందర్‌రెడ్డి, ఎగ్గిడి సత్తయ్య, మాజీ సర్పంచ్ ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ మల్లేష్, నాయకులు బాబుగౌడ్,ఏ.మల్లేష్, కళ్లెం సుధాకర్‌రెడ్డి, రవిందర్ గౌడ్,ఊటు మహేందర్, గణేష్,అంజనేయులు,తాళ్ల నరేందర్, రఘునందన్, కళ్ళెం చెన్నారెడ్డి, నర్సింహ,మెరుగు మహేందర్, అనిల్, రమేష్, గురు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



★ భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 134 జయంతిని లేమూరులో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి జయంతని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మూల హన్మంత్‌రెడ్డి,డిల్లీ శ్రీధర్, మంచాల భాస్కర్, గుల్వి దేవేందర్, గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, లక్ష్మయ్య, మహేందర్,రఘుమారెడ్డి, సురేష్, పోచయ్య, రాజు, ఐలయ్య, బాలయ్య, వెంకటేష్ కేశవులు, జయంత్, సంపత్, రాములు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

★★ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మహనీయుని కొత్తగూడలో విగ్రహనికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సాధ మల్లారెడ్డి, రావి చెట్టు యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, నాయకులు సౌడపు శేఖర్ గౌడ్, బొక్క సత్యనారాయణరెడ్డి,బొక్క ప్రభాకర్‌రెడ్డి, మైసయ్య, బొక్క హన్మంత్‌రెడ్డి, బొక్క దీక్షిత్‌రెడ్డి, తాళ్ల బాలేష్ ముదిరాజ్, అమ్జద్, లక్ష్మయ్య, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

★ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆయన విగ్రహనికి పూలమాలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు. అనంతరం విశారధన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల మా భూమి రథ యాత్రలో పాల్గొనానికి బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అంజనేయులు, మండల నాయకులు జి.భాస్కర్, మహిపాల్, బాల్‌రాజ్, దేవేందర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

★కొత్తూరు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు. నాయకులు పల్లె కృష్ణ గౌడ్,బండి నర్సింహ, సత్తార్ వెంటక్‌రెడ్డి, కర్నాటి బాబుగౌడ్, మండల కృష్ణ, టి.నర్సింహ గౌడ్, లకుమల్ల ఈశ్వర్, ఏముల కృష్ణ,లకుమల్ల శేఖర్, నర్సింగ్ రావు, సాతూరి అశోక్, సాతూరి వినోద్, కుమార్, యాదయ్య, మండల కుమార్, పాశం శ్రీనివాస్, అంబటి దేవేందర్, టి.శ్రీనివాస్,మేళ్ల దశరథ, నర్సింగ్ రావు, కుమార్, నాయకులు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

★ప్రభుత్వ ఆసుపత్రిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు.













డాక్టర్ పద్మావితి,పర్వతాలు, రఘు,శ్యామల,సుజాత,పార్వతమ్మ,చెంచల తదితరులు పాల్గొన్నారు.

★గుమ్మడవెల్లిలో బీజేపీ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏర్పాటు అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నాగటి రాజు, తాళ్ల విష్ణు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏకుల మల్లేష్, సొసైటీ డైరెక్టర్ గౌర వెంకటేష్, సీనియర్ నాయకులు యాదగిరి,తిరుపతయ్య, రమేష్, తొంట కుమార్, మార్కయ్య, గౌని మల్లేష్, మస్కు సత్తయ్య,ప్రశాంత్, ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛా సమానత్వం కోసం అంబేద్కర్ విశ్రాంత పోరాటం చేశారు



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14) : భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం కృషి చేసిన మహనీయుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్ అన్నారు. శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనంతరం ఆయన మాట్లాడుతూ... స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు. డాక్టర్ అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని పిలుపునిచ్చారు.

## సుల్తానపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సుల్తాన్ పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినోత్సవ వేడుకలు బీజేవైఎం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైం శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ ముదిరాజ్, బీజేవైం సీనియర్ నాయకులు నవీన్, బీజేవైం గ్రామ అధ్యక్షుడు జనార్ధన్, నాయకులు నరేందర్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివశంకర్, పవన్, శివశంకర్, ప్రవీణ్, అరుణ్, గణేష్, ప్రేమ్, వేణు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14) : శంషాబాద్ మండల్ పెద్దతూప్ర బి.ఆర్.ఎస్.పార్టీ గ్రామ అధ్యక్షుడు మైల విద్యాచరణ్ ఆద్వార్యంలో డా. బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్బంగా శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మశ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను సాధించాలని ఇందుకు యవత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో మాజీ ఉప సర్పంచ్ సెగు అశోక్, మాజి వార్డు సబ్యులు టి దాస్, పీఏసీఎస్ డైరెక్టర్ డి గౌతమ్ కుమార్, గ్రామ మాజీ-అధ్యక్షుడు డి నరసింహ, ఎన్ కృష్ణ, ఎన్ శ్రీచరణ్, సి దాస్, ఎన్ చెన్నకేశవ్, ఎన్ మహేష్, ఎం రాములు, సి రాజు, కె ప్రభాకర్, ఎన్ నర్సింహ, ఎన్ అశోక్, బి నగేష్, ఎన్ వంశీ, ఎం. కరుణాకర్, ఎన్ రవి, టి రాఘవేంద్ర, ఎం పవన్, ఎన్ విజయ్, ఎన్ నరసింహ మరియు తధితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి -అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) ః డాక్టర్ బీఅర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ తెలిపారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశప్రజలు గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి డా.బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆలోచనలు, ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. బాబా సాహెబ్ కృషి, పటుట్టలతో ఉన్నత చదువులను అభ్యసించి కేంద్ర ప్రభుత్వంలో తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. దేశ భవిష్యత్తుకు దశదిశానిర్ధేశించిన వ్యక్తి డా.బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ రచనలో డాక్టర్ అంబేద్కర్ రచించిన రచనలు నేటికి భావితరాలకు ఆదర్శంగా ఉందన్నారు. భారతదేశానికి దిశానిర్ధేశం చేసేందుకు రాజ్యాంగ అవసరాన్ని ఆనాడే గుర్తించి ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించారని ఈసందర్భంగా గుర్తు చేశారు. మహానుభావుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు బురాన్ విఠలయ్య, బురాన్ నర్సింహులు శేఖర్, బ్యాగరి సత్తయ్య, మద్దెల జంగయ్య, తలారి శివకుమార్, బురాన్ సత్యానందం, సున్నపు రమేష్, బురాన్ పద్మారావు, మద్దెల శ్రీనివాస్, మద్దెల చింటు, మద్దెల నర్సింలు, బ్యాగరి రామకృష్ణ, చిల్కూరి శ్రీనివాస్, బద్రి, గజ్జల యాదయ్య, బ్యాగరి ఆశోక్, బురాన్ సురేష్, బ్యాగరి అజయ్, బురాన్ మహేశ్, మహేందర్, రవీందర్, నవీన్, మద్దెల యాదయ్య, వెంకటేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడు : చిలకమర్రి నరసింహ



శంషాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా చిలకమర్రి నరసింహ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని కొంతమంది వెధవలు దళిత నాయకుడిగా ఎస్సీ ఎస్టీ వర్గాలకే నాయకుడిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు ఆ వెధవలకు ఇచ్చే సమాధానం ఒకటే మా తాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ ప్రజలకు అందరివాడు కేవలం కొందరి వాడిగా చిత్రీకరించడం మానుకోవాలని ఆ వెధవలను హెచ్చరిస్తా మహానుభావుడు భారతదేశ ప్రజలకు తాడిత పీడిత వర్గాల ప్రజలకు అంటే ఎస్సీలకు ఎస్టీలకు బీసీలకు ముఖ్యంగా అన్ని వర్గాల మహిళలకు రాజ్యాంగంలో సమాన హక్కులు కల్పించిన సంగతి మన అందరికీ తెలిసిందే ఆయన జీవితాంతం స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం అంటరానితనంపై అందరికీ సామాజిక న్యాయం కోసం ముఖ్యంగా ఈ మనువాదుల పుణ్యమా అని ఆనాడు అడుగు అడుగునా అవమానాలు పడుతూ అంటరానితనమని కులరక్కసి పెనుభూతమై ఉన్న రోజుల్లో ఆ మహానుభావుడి దయవల్ల ఈరోజు మనమంతా స్వేచ్ఛ సమానత్వంగా కనీసం జీవించగలుగుతాం ఆ మహానుభావుడు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను ఇప్పటికీ... చట్టాలను అమలు చేయాల్సినటువంటి వ్యక్తులు సరియైన రీతిలో ఆచరించకపోవడంతో 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ ఎస్సీలు ఎస్సీలు, బీసీలు మహిళలు ముస్లిం మైనార్టీలు ఎన్నో కష్టాలకు నష్టాలకు గురవుతున్నారు. ఆ మహానుభావుడు జీవితాంతం సమసమాజ స్థాపన కోసం ముఖ్యంగా ఆత్మ గౌరవం కోసం ఆత్మవిశ్వాసం కలిగి జీవించాల్సినటువంటి అవసరం ఉందని నొక్కి వక్కాణించిన మహానుభావుడు కానీ మనలోని చాలామంది అంటే ఎస్సీలలోని చాలామంది ఎస్టీలలోని చాలామంది బీసీలలోని చాలామంది అగ్రవర్ణాల పంచన జేరి వారి అడుగులకు మడుగులు వారి అధికారానికి లొంగి వారి డబ్బులకు లొంగి ఆత్మ గౌరవాన్ని వారి పాదాల దగ్గర ఉంచి సిగ్గు శరం లేకుండా జీవిస్తా ఉన్నారు. వాళ్ళు జీవించడమే కాకుండా మిగతా బీసీలను ఎస్సీలను ఎస్టీలను మహిళలను మైనార్టీలను వివిధ కుల సంఘాల పేరుతో మతాల పేరుతో విడదీసి ఆ అగ్రవర్ణాల పంచన చేరి సొంత వారిని కడతీర్చే దుస్థితికి దిగజారిపోయినటువంటి ఈ కొంతమంది వెధవలకు కాలం సమాధానం చెబుతుంది దయచేసి ఇకనైనా అగ్రవర్ణాల వారి మోచేతి నీళ్లు తాగకుండా వాళ్లు వేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి వాడు కంకిపడేసిన ఎంగిలి బొక్కలకు ఆశపడి సొంత కులస్తులను సొంత మతస్తులను చైతన్యం కలిగి ఉన్న వారికి వ్యతిరేకంగా మాట్లాడుతూ ప్రవర్తిస్తూ ఉండడం మానుకొని ఇకనైనా ఎస్సీలు ఎస్సీలు, బీసీలు ముస్లిం మైనార్టీలు చైతన్యమై ఆత్మవిశ్వాసంతో ఆత్మగౌరవంతో అందరూ ఐకంగా ఉండి అగ్రవర్ణాల వారి యొక్క ఎత్తుగడలు ఆడికి అడుగున పసిగట్టి మనందరం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలం అని గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## చరిత్రలో అంబేద్కర్ నిజమైన అస్తిత్వాన్ని మాయం చేసింది కాంగ్రెస్ పార్టీ – శ్రీరాములు

### ★కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించింది : రాజ్యాంగాన్ని మార్చే శక్తి ఎవరికీ లేదు

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 14): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. చరిత్రలో అంబేద్కర్ నిజమైన అస్తిత్వాన్ని మాయం చేసింది కాంగ్రెస్ పార్టీ, ప్రగతిశీల ఆలోచనలు, సంఘంలో సమానత్వం, సర్వస్వ న్యాయాన్ని స్థాపించాలన్న లక్ష్యాలను నెహ్రూ నేతృత్వంలో పనిచేసిన కాంగ్రెస్ పాలకులు రెండుసార్లు బాబాసాహెబ్ ను అలంకరించకుండా అర్థరహిత నిర్ణయాలతో ఆయన ప్రాముఖ్యతను తక్కువ చేశారని పేర్కొన్నారు. అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని అవమానించారని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చే శక్తి ఎవరికీ లేదని అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అంబేద్కర్ ఆశయాలు సాకారం అవుతున్నాయని, నాడు 1990లో వీపీ సింగ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కి భారతరత్న ఇస్తే...నేడు నరేంద్ర మోదీ పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టించారు అన్నారు.అదేవిధంగా ఢిల్లీ తో పాటు ఉన్న ఐదు ప్రాంతాలను పంచతీర్థ పేరుతో అభివృద్ధి చేశారని కొనియాడారు. యువత బాబాసాహెబ్



అంబేద్కర్ ఆలోచనలను తెలుసుకొని సమాజసేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిత్రం శ్రీనివాస్, కుంటి భాస్కర్, కొంతం సంపత్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, జొరాల ప్రభాకర్, రేసు నరసింహారెడ్డి, జగదీశ్వర్ రాజు, సాయి సంతోష్, సైదులు, పద్మజ, నర్మదా, దేశపాక జగన్, మహేందర్ రెడ్డి, మంగాపతి నాయక్, జి మల్లేష్, రావుల మల్లేష్, జంగారెడ్డి, క్యారగారి అరవింద్, బంగారు రాజ్ కుమార్, ఏ.శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, రాజ్ కుమార్, బి శంకర్ రెడ్డి, సింగయ్య, మల్లెల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ సమానత్వం కోసం పాటుపడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ▶▶ బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ▶▶ బి జె ఆర్ యువజన సంఘం నేతృతంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 14):బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘము ఆధ్వర్యంలో మహానీయుడు ప్రపంచ మేధావి డా. బి. ఆర్. అంబెద్కర్ 134 వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధాకర్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ తొలిదశ ఉద్యమకారులకు వారి చేతుల మీదుగా జ్ఞాపిక అందజేసి సన్మానించారు. అనంతరం విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ... అంబేద్కర్ చేసిన త్యాగం మనం మర్చిపోలేనిదని ఆయన దేశానికి తిరుగులేని సేవలు చేసి మొదటి న్యాయశాఖ మంత్రిగా పురుషులతోపాటు మహిళలందరూ కూడా సమానంగా వారికి హక్కులు కల్పించిన మహనీయుడని బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ వారు చూపిన బాట లో నడుస్తూ ఆయన ఆశయ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి జె ఆర్ సంఘం అధ్యక్షులు కమిటీ సభ్యులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బాలాపూర్ గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం బి జె ఆర్ సంఘం ఆధ్వర్యంలో బాలాపూర్ నుండి శివాజీ చౌక్ బడంగ్పేట్ బాలాపూర్ ఎక్స్ రోడ్ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలవేసి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ రెడ్డి నాయకులు వంగేటి లక్ష్మి లక్ష్మారెడ్డి, రఘునందన్ చారి కొలన్ శంకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, చిగురింత పెద్ద నరసింహారెడ్డి బకొప్పుల రాజు, గడ్డం వెంకటేష్, బల్ నింగన్ జంగయ్య, తిమ్మని గిరీష్, నీరుడి శ్రీరాములు , బొర్ర రవి, ఎర్ర జగన్ అధ్యక్షులు నరసింగరావు మాజీ అధ్యక్షులు పగడాలో ఉమేష్, ఇబ్రహీం గిరి, గురువని నరసింగ్ రావు, నీరుడు నాగేష్, గడ్డం రవి, గూడూరు నాగార్జున, జంగయ్య, కిన్నెర అనిల్, క్యారాగారి శ్రీధర్, నిరుడు సురేష్తిమ్మని రాజకుమార్, తిమ్మని సురేష్ శ్రీకాంత్ తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం లో ఘనంగా బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



జిల్లేడు–. చౌదరి గూడెం,. మేజర్ న్యూస్:(. ఏప్రిల్.15): చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల లో సోమవారము నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. మండల కేంద్రము లో చౌదరి గూడెం చేవొరస్తా లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వెంద్రం పల్లి రాజు ఆధ్వర్యములో సోమవారం నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. రాజు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం వల్లనే మనకు ఈ తెలంగాణ రాష్ట్ర ము ఏర్పాటయింది అని ఆయన అన్నారు. భారత దేశం లో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి ఆయన అన్నారు. అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం వల్లనే మనకు రాష్ట్ర ప్రభుత్వ ము కులమతాలకు అతీతంగా. రేవంత్ రెడ్డి ప్రభత్వం. ఈ రోజు నిరుదోగ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు అవకాశము కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. మరియు ప్రతిగ్రమములో ఎస్ సి సబ్ ప్లాన్ కింద సి సి రోడ్డు లు వేస్తున్నారని ఆయన అన్నారు మా చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల కు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న చొరవ తో అన్ని గ్రామా లు అభివృద్ధి చెందుతున్నాయి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమములో షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి. మండల వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్. మండల మైనారిటీ ప్రసిడెంట్ అన్వర్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ కుమార్. మాజీ ఎం పి టి సి. మాజీ సర్పంచ్ రాపోలు బాల్ రాజు. ఎస్ సి జనరల్ సేకరేటర్ పద్మారం అశోక్. నర్సింలు. మాజీ ఎం పి టి సి,. షాద్ నగర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్ట రజిత వెంకటయ్య, మాజీ ఎం పి పి బశ్వరజ్ గౌడ్. ఎజాష్. కాసుల బాద్ ఉప సర్పంచ్ ధీమా రాజేష్. జే. బిమ్రాజ్. ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు జక్కని రవికుమార్. వెంకట్ రాములు. మాజీ వైస్ ప్రెసిడెంట్ బి. చంద్రబాబు గౌడ్. దామోదర్. తదితరులు పాల్గొన్నారు.

రావిర్యాల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు:
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఆయన మాట్లాడుతూ 134 వ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా. అణగారిన వర్గాలకు మేలు చేయాలన్న ఆలోచనతో పని చేసిన వ్యక్తి ఆయన మహా నేత అంబేద్కర్ కృషి వల్లనే మనకు కావలసిన రిజర్వేషన్ కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కి ఇందని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్. మాజీ సర్పంచ్ శివకుమార్. కాసుల బాద్ ఉప సర్పంచ్ ధీమా రాజేష్,. దిమా నిలయా. రామకృష్ణ. జగన్. అనంతయ్య. తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం లో బిజెపి అధ్యక్షుడు ఎది ర రాజు ఆధ్వర్యములో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




జిల్లేడు– చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( ఏప్రిల్,15): మండల కేంద్రము లో సోమవారం నాడు బిజెపి కార్యాలయంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి నీ పురస్కరించుకుని అంబేద్కర్ చిత్ర పటానికి పూమాలలు వేసి నివాళలర్పించారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కు బాబా సాహెబ్ గారు రచించిన రాజ్యాంగం వల్లనే మనకు కావలసిన రిజర్వేషన్ బిల్లు లు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ లు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. రంగా రెడ్డి జిల్లా కర్య వర్గ సభ్యులు కోనేరు శ్రీనివాస్. మాజీ సర్పంచ్ గూడ వెంకట స్వామి. ఇంద్రా నగర్ రవి. రగవెందర్. గొల్ల రాజు. గొల్ల మల్లేష్. తడురి రమేశ్. తరుణ్. నల్ల ప్రభు తదితరులు పాల్గొన్నారు.జిల్లేడు గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో ఏల్లేష్వర్, బెక్క మ్ శశిధర్. మా సుల సత్యయ. కావలి వెంకటేష్. ఎంగన్న బాలయ్య. దోమ రాజు తదితరలు పాల్గొన్నారు.పెద్ద ఎలికిచర్ల లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో భూమా గల్ల శ్య ము. పోలేపల్లి రామకృష్ణ. కోతమల్లేశ్. ఎన్మన్ గండ్ల రవీందర్. పేట రాములు. యాదయ్య. కనుక శేకర్. కొత్త రాంచందర్. భూమా గళ్ళ బిమ్రజ్. కనుక రాజు. జగన్. తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలు ఆర్థికంగా బలపడేందుకే స్వేరోస్ కృషి చేస్తుంది

భయం అనే దిష్టి బొమ్మను ఉప్పల వెంకటేష్ తో కలిసి దహనం చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ – భీమ్ దీక్ష ముగింపు సమావేశంలో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్







తలకొండపల్లి, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 14) : రాష్ట్రంలోని నిరుపేద దళిత బహుజన వర్గాలకు చెందిన వారు ఆర్థికంగా బలపడేందుకు వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు స్వేరోస్ కృషి చేస్తుందని స్వేరోస్ వ్యవస్థాపకులు సుప్రీం అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భీమ్ దీక్ష ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వేరోస్ సుప్రీమ్ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తోపాటు ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి అధిక మొత్తంలో స్వేరోస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో స్వేరోస్ ఆధ్వర్యంలో నెట్వర్క్ నిర్వహిస్తున్నామని, స్వచ్ఛందంగా ఎవరికి వేతనాలు ఇవ్వకుండా స్వేరోస్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ పనిచేస్తుండడం అభినందనీయమన్నారు. స్వేరోస్ ఆధ్వర్యంలో దేశంలోని దళిత బహుజనుల మహనీయుల జీవిత చరిత్రల ఆధారంగా ప్రతి ఒక్కరూ ముందుకెళ్లే విధంగా జ్ఞానాన్ని సంపాదించుకోవాలని, వాటి ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు వీలు కలుగుతున్నట్లు ఆయన తెలిపారు. మహనీయుల మాసాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా మార్చి 15 నుంచి ఏప్రిల్ 13 వరకు స్వేరోస్ లందరూ భీమ్ దీక్షలు చేపట్టి అంబేద్కర్ జయంతి సందర్భంగా ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపినట్లు సమాజం మార్పుకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అయినప్పటికీ ఆర్థిక స్వాలంబన లేకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయని దానికి కఠోర నిర్ణయం తీసుకొని ప్రతి ఒక్కరూ పని చేయవలసి ఉంటుందని, చిన్న వ్యాపారాల నుంచి పెద్ద స్థాయి వరకు ప్రతి ఒక్కరు వ్యాపార, వాణిజ్య రంగాలలో రాటు తేలే విధంగా జ్ఞానాన్ని సంపాదించుకొని ముందుకెళ్లవలసి ఉంటుందన్నారు. వ్యక్తి తమలో ఉన్న భయాన్ని పారదోలి తమ నైపుణ్యాలను వెలికి తీసుకొని ముందుకెళ్లాలని, భయం అనే భూతం నుండి బయటపడేందుకు ప్రతి ఒక్కరు జ్ఞానం ద్వారా భయాన్ని పారదోలెందుకు కృషి చేయాలన్నారు. ఎక్కడో నిరుపేద దళిత కుటుంబాలలో ఎవరికి తెలియని మారుమూల తండాలో సైతం ఉన్న విద్యార్థిని విద్యార్థులు స్వేరోస్ ద్వార ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు మార్గం సుగమం అయిందని, వీటన్నిటికీ కారణం జ్ఞానాన్ని సంపాదించడమే అంతిమ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. స్వేరోస్ రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, మిషన్ భగీరథ మాజీ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సైతం నిర్ణయించిన లక్ష్యాల మేరకు పనిచేసి మనందరికీ ఆదర్శంగా నిలిచాడని, మనం కూడా వ్యాపార రంగాల్లో కొంతమంది పెద్దలను స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి రాణించాలని ఆయన సూచించారు.

భయమనే దిష్టిబొమ్మ దహనం...తలకొండపల్లి మండల కేంద్రంలో స్వేరోస్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోభయం అనే దిష్టిబొమ్మను కాల్చివేసి స్వేరోస్ లందరికీ ధైర్యం నింపారు, నేటి నుండి ప్రతి ఒక్కరు కొత్త జీవితాన్ని ప్రారంభించాలని, భయం అనేది తమ మనసులో నుంచి తీసివేయాలని ఈ సందర్భంగా దిష్టిబొమ్మను దహనం చేసి వారికి వెలుగులు నింపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ సుప్రీం అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉత్తర భారతదేశం నుండి జస్వంత్ సింగ్, ఎగ్జిక్యూటివ్ కన్వీనర్ దుర్గయ్య ,కర్ణాటక నుంచి సురేష్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ నుంచి కన్వీనర్ శివ, తెలంగాణ మంచి చీప్ కన్వీనర్ దుర్గయ్య, రాష్ట్ర కళాకారుల సంఘం నాయకులు ఏపూరి సోమన్న, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపీపీ తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, చీప్ కన్వీనర్ మామిడాల ప్రవీణ్, తలకొండపల్లి మండల నాయకులు బండగల చందు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, అధ్యక్షులు మైలారం జగన్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ నాగేష్,, జిల్లా అధ్యక్షులు దిద్దుల శివకుమార్, మాజీ సర్పంచులు పెరుమళ్ళ లలిత జోతయ్య, యాదయ్య, శంకర్ నాయక్, దళిత నాయకులు దరువుల శంకర్, శ్రీను, రమేష్ ,యాదయ్య ,లింగం, పెరుమళ్ళ సురేష్, కొప్పు మల్లేష్ , తూర్పు శ్రీను, మీసాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి బిజెపితోనే సాధ్యం

– బిజెపి నందిగామ మండలాధ్యక్షులు వడ్ల అరవింద్ చారి



నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14): బడులు, బలహీనవర్గాల అభ్యున్నతి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్రమోది ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని నందిగామ మండల బిజెపి అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి అన్నారు. నందిగామ చౌరస్తాలో సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేపల్లి అశోక్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్ల అరవింద్ చారి, దేపల్లిఅశోక్‌గౌడ్‌లు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు అశోక్‌గౌడ్, మండల ఉపాధ్యక్షులు మేడిశెట్టి కృష్ణమోహన్ గుప్తా, గిరిజన మోర్చా నాయకులు హేమంత్ నాయక్, రాజు, అనంతయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశాయాలలో యువత నడవాలి..



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ః అంబేద్కర్ ఆశయాలలో యువత నడవాలని అజయ్‌గౌడ్ అన్నారు. సోమవారం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రప్రియ, ప్రో హెల్త్ ఎండి. అజయ్‌కమార్, నాయకురాలు రూపారెడ్డి, డాక్టర్ సుష్మ, డాక్టర్ షఫి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో అంబేద్కర్ జయంతి...



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ః భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబా సాహబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్ నె క్నాంపూర్‌లోని గవర్నమెంట్ పాఠశాల వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

–అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) ఃరక్తదానం ప్రాణదానంతో సమానమని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జినిటిక్ ప్రొడక్ట్స్ చారిటబుల్ అసోసియేషన్ (జిని బ్లడ్ బ్యాంక్) సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈరక్తదాన శిబిరానికి యువకులు పెద్ద ఎత్తున్న పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రక్తదానం మహాధానం అని, అన్నిదానాల కన్న రక్తదానం గొప్పదని తెలిపారు. రక్తహీనతతో చాలా మంది బాధాపడుతున్నారని, ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం దొరకకా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతున్న రక్తదాతలు దేవుళ్లతో సమానమన్నారు. ఆరోగ్యవంతులు ప్రతి 3నెలలకోసారి రక్తదారం చేయవచ్చన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# జల్‌పల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు





జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 140): భారత రాజ్యంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జల్‌పల్లి మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ 134 జయంతని పురస్కరించుకుని సోమవారం ఎంఆర్‌పీఎస్, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలవమాలలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు వై.నర్సింహ, గద్దల రవీందర్, బుడుమల యాదగరి, రామారావు, యాదగిరి, మహేందర్, దానయ్య, కృష్ణ,ఎస్.కె అఫ్జల్, శికుమార్, దేవేందర్,సురేందర్, దర్శన్, మల్లేష్, కుమార్, శ్రీనాథ్, బాలకృష్ణ, వినోద్, మధు, కుమా, సురేందర్, మహేష్, వెంకటేష్, సన్నీ, మున్సిపల్ కార్మికులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

★అంబేద్కర్ సేవలు మరువలేనివని జల్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాహంగీర్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం మున్సిపాలిటీలోని జల్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చాలి



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 14): లంబేద్కర్ ఆశయాలను నెరవే ర్చాలని సామమాజిక సంఘ సేవకులు గణాటే రాజు అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జల్‌పల్లి మున్సిపాలిటిలోని అంబేద్కర్ విగ్రహనికి పూలవమాలలు వేసిఘనంగా నివాళలు అర్పించారు. అనంతరం ఎస్ఐ వెంకట్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు.